
http://win10.io

# మహామనీషి




## నా జీవితమే
## నా సందేశం






చెరగని చిరునవ్వు...
చెదిరిపోని గుండె బలం...
నాయకత్వానికి నిలువెత్తు ప్రతిరూపం
మేరునగధీరుడు
మన వైఎస్.రాజశేఖరుడు...

ఇక లేడంటే..
తిరిగిరాడంటే..
నమ్మేదెలా.?
మనసును నమ్మించేదెలా.?
ఆ పాదం నడిచిన నేలంతా
సస్యశ్యామలం.!


ఆ హస్తం చూపిన మార్గమంతా
అభివృద్ధి వనం.!
రాజశేఖరా.!
నిన్ను మరువలేదు తెలుగు హృదయం!
మరిచిపోదు మన రాష్ట్రం

*Maha Maneeshi*
special feature
**మహా మనీషి**
ప్రత్యేక సంచిక
ఎడిటర్:
**నందిరెడ్డి నాగశివారెడ్డి**
౯౦౦౧౦ ౩౧౨౧౩
తొలి ప్రచురణ:
నవంబరు,౨౦౦౯
కాపీలు ౫౦౦౦
**printed:**
**Express Printers,**
**Gandinagar, Vijayawada**







తల్లిదండ్రులు రాజారెడ్డి, జయమ్మ




చిన్నప్పుడు సోదరులతో








విద్యార్థిగా..






వివాహం సందర్భంగా

సమాజంలో అట్టడుగు ప్రజల కన్నీళ్ళు తుడవాలన్న లక్ష్యసిద్ధి కోసం చివరి క్షణం వరకూ పరితపించిన డాక్టర్ ఎడుగూరి సందింటి రాజశేఖరరెడ్డి – తెలుగు ప్రజల గుండె చప్పుడు.

వై.ఎస్.ఆర్. అన్న మూడు అక్షరాలతో ప్రజాదరణ పొందిన ముఖ్యమంత్రి ఆయన.

మాటతప్పడం–మడమతిప్పడం అంటూ చివరిసారిగా శాసనసభలో కూడా రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చిన మహా నాయకుడు. నాయకత్వ లక్షణాలకు నిలువుటద్దం వై.ఎస్.ఆర్. జనాకర్షణలో సరిలేరు నీకెవ్వరూ అన్న విధంగా తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని రాజముద్ర వేసుకున్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి **1949** జులై 8న జన్మించారు. కలలు అందరూ కంటారు. కానీ అవి సాకారం అవడం కొందరి విషయంలోనే జరుగుతుంది. ఎందుకంటే కలలకు తగ్గ




















ప్రజాసేవ పరమావధిగా భావించిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జమ్మలమడుగు మిషన్ వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్‌గా కొన్నికాలం వైద్యసేవలు అందించి, తర్వాత సొంతంగా తన తండ్రి వై.ఎస్.రాజారెడ్డి పేరిట 70 పడకల ఛారిటబుల్ ఆస్పత్రిని స్థాపించారు. రూపాయికే వైద్యం చేసిన వైద్యుడు. ప్రజల పల్స్ పసిగట్టడంలో అందె వేసిన చెయ్యి. స్వతహాగా వైద్య వృత్తిని స్వీకరించిన రాజశేఖరరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత తన వైద్యసేవలను రాజీవ్ ఆరోగ్యశ్రీ పేరుతో రాష్ట్ర ప్రజలందరికీ విస్తరించారు. వ్యక్తిగత జీవితంలో విజయానికే ఇంత చిట్కా అవసరమైనప్పుడు ఒక రాజకీయ ప్రస్థానంలో విజయగమ్యం చేరడానికి ఎట్లాంటి ప్రణాళిక అవసరం...?

ఈ ప్రశ్నకు వైఎస్ విజయగాథే సమాధానం.

వైద్యుడుగా రోగి నాడిని పట్టుకోగలిగిన రాజశేఖరరెడ్డి





పి.సి.సి అధ్యక్షుడిగా ప్రసంగం..



తండ్రి, తమ్ముడు, బంధు-మిత్రులతో..



తమ నేత ఇందిరమ్మతో..





స్నేహితుడు సాయితో..



రాజీవ్ గాంధీతో..



తొలిసారి మంత్రిగా

ప్రజలకు సేవ చేయడానికి, రాజకీయాలు కూడా మరో మార్గమని భావించిన డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి నాయకత్వ లక్షణాలకు ఆయన విద్యార్థి రోజుల్లోనే పునాదులు పడ్డాయి. కర్నాటకలోని గుల్బర్గాలో ఎం.ఆర్. మెడికల్ కాలేజిలో వైద్య విద్యను అభ్యసించే రోజుల్లోనే విద్యార్థి సంఘానికి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. తిరుపతిలో ఎస్.వి.మెడికల్ కాలేజిలో హౌస్ సర్జన్స్ అసోసియేషన్ నాయకుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1978లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టి రాష్ట్ర శాసనసభకు ఆరు సార్లు ఎన్నికయ్యారు. మూడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. అన్ని ఎన్నికల్లోనూ గెలుపు సాధించిన ఘనత వై.ఎస్.ఆర్. సొంతం. ఓటమినే జయించిన విజయుడు ఆయన. 1983-85 మధ్యకాలంలోను, 1998-2000 మధ్య కాలంలోను ఆయన పిసిసి అధ్యక్షుడిగా పనిచేశారు. అంజయ్య మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసిన వై.ఎస్.ఆర్ గ్రామీణాభివృద్ధి, ఎక్సైజ్, విద్యాశాఖలకు కూడా మంత్రిగా కూడా పనిచేశారు. పోటీ చేసిన అన్ని ఎన్నికల్లో గెలిచారు.



పాదయాత్రలో..



మొదటి సారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తూ..



పాదయాత్రలో కష్టాలు తెలుసుకుంటూ...



మొదటి సంతకం ఉచిత విద్యుత్ పై..



మంత్రిగా కాలేజి ప్రారంభిస్తూ..

శాసనసభ లోపల, వెలుపల ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టిన వైఎస్ఆర్ 2003లో ప్రజల కష్టసుఖాలు తెలుసుకునేందుకు మండుటెండల్లో చేపట్టిన 1400 కిలోమీటర్ల పాదయాత్ర తెలుగు ప్రజల మదిలో ఎప్పటికీ నిలిచిపోతుంది. ప్రజల జీవన విధానాలు, ప్రమాణాలు తెలుసుకోవడానికి ఉద్దేశించిన ఈ పాదయాత్ర వైఎస్ఆర్ రాజకీయ చరిత్రలో ఎంతో మార్పు తీసుకువచ్చింది. 2004 ఎన్నికల్లో ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన వైఎస్ఆర్ తన తొలి అయిదేళ్ళ పాలనలో పేదలకు, రైతులకు - ఒకటేమిటి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు, అన్ని కులాల, మతాలకు చేరువయ్యారు.అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రిగా 2004 మే 14న ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజే తొలిసంతకాన్ని రైతులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసే ఫైలు పైనే చేశారు. అప్పటినుంచి పాలనా యంత్రాంగంలోనూ, ముఖ్యమంత్రి కార్యాలయం తీరులోనూ అనేక మార్పులు తీసుకువచ్చారు.





రాష్ట్రపతి కలాంతో..



క్రీడలను ప్రారంభిస్తూ..



పుట్టపర్తి సాయిబాబాతో..



దలైలామాతో..



కుటుంబ సభ్యులతో..



ప్రాణమిత్రుడు కే.వి తో..



కార్యదర్శి సుబ్రమణ్యంతో..

డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికంటే ఎక్కువ కాలం రాష్ట్రాన్ని పాలించినవారు, కొన్నికొన్ని విషయాల్లో ఆయనకంటే అధికులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రుల కోవలో వైఎస్‌ది అనేక విధాలుగా విలక్షణమైన స్థానం. కొంతమంది మహాపురుషులకు ప్రజలు ఏరికోరి పదవిస్తారు. ప్రజలు పదవిచ్చాక కొందరు మహాపురుషులుగా ఎదుగుతారు. టంగుటూరి ప్రకాశం, ఎన్టీరామారావు వంటి వారు మహాపురుషులుగా ఎదుగుతారు. ఇందులో మొదటి రకం కాగా రెండవ తరహాలో ఎన్నదగిన మొదటి వ్యక్తి వై.ఎస్. ఇందిరమ్మ స్ఫూర్తితో చిన్న వయసులోనే రాజకీయ రంగంలో అడుగిడినప్పటికి నుంచి ఆయన నాయకత్వ లక్షణాలను గుర్తించి, తనను నమ్మిన వారికోసం ఏమైనా చేసే ఆయన మంచితనాన్ని, స్నేహశీలతను ప్రేమించి కష్టాల్లో ఆయన వెంట ఉండి ఆయన కోసం ప్రాణమిచ్చేవారు, కాంగ్రెసు హయాంలో ఏడాదికో ముఖ్యమంత్రిని మార్చిన పూర్వ పద్ధతికి భిన్నంగా, ఐదేళ్ల కాలం ముఖ్యమంత్రిగా కొనసాగగలగడం విరళంగా చూసినా వైఎస్ ఘనవిజయం. రెండవ సారి కాంగ్రెసును అధికారంలోకి తెప్పించారు.



భార్య, మనమళ్లతో..





యువ ప్రధాని రాహుల్‌తో..



మిత్రుడు చంద్రబాబుతో



చేవేళ్ల చెల్లెమ్మతో..



తల్లి దండ్రులకు నివాళులు..



రాజీవ్ విగ్రహావిష్కరణలో..



సోనియాను అనుసరిస్తూ..

ఆరేళ్ళ క్రితం, పంచె మోకాలిపైకి ఎగకట్టి, తలపాగ చుట్టి ఒక అంచలంచలమైన దీక్షతో ముందు వేసవిని మొండిగా ఎదురొడ్డి రాష్ట్రంలో పద్నాలుగు వందల కిలోమీటర్ల దూరం ఆయన సాగించిన మహా పాదయాత్ర కాంగ్రెస్ అధికార పునరుత్థానానికి పూర్వ రంగంగా పరిణమించిన తీరు ఒక చరిత్ర. జన హృదయాలలో శాశ్వతంగా ముద్రపడిన ఒక సముజ్వల చిత్రువు. పాదయాత్రలోనే ఆయన అనేలుసినలు ప్రజల మనిషిగా పునర్జన్మమెత్తారు. 'జనంలో ఒకడుగా జనంతో కలిసి జరిపిన ఆ పాదయాత్రలోనే సామాన్యుడి గుండె ఘోష అతి దగ్గరగా వినగలిగాను గాని, ప్రజా జీవనరంగంలో కొత్త పాఠాలు నేర్చుకున్నానని' వినయం పంచి చెప్పుకున్న వైయస్, అధికారం చేపట్టిన తర్వాత ఆ పాఠాలనుంచే తన పాలనా ప్రణాళికను కూర్చుకున్నారు. జలయజ్ఞం వంటి ఒక అనితర సాధ్యమైన ప్రయత్నాన్ని తలకెత్తుకుని అపర భగీరథ ఖ్యాతిని అందుకున్నారు. ఉచిత విద్యుత్తుతో ఇతర సాయాలతో చితికిపోయిన రైతు జగతులో కొత్త జీవశక్తినింపారు.



కుటుంబ సభ్యులతో...



ఇడుపుల పాయలో....





పుట్టిన రోజు వేడుకల్లో..



వ్యవసాయ క్షేత్రంలో...



చర్చిలో ప్రార్థనలు..



చర్చిలో ప్రార్థనలు..

కుటుంబంలో నలుగురి నడుమ మాత్రమే మెలగిన వారు అయినా... ముఖ్యమంత్రిగా కోట్లమందితో వ్యవహరిస్తున్నపుడు అయినా ఏ ఒక్కరికీ అనుచిత ప్రాధాన్యం దక్కనివ్వని సమదృష్టి ఆయనది. అనుబంధాన్ని మాయగా చూపి అగ్రాసనం పొందడం, మాటలతో మభ్యపెట్టి మన్నన దక్కించుకోవడం ఆయన వద్ద అసాధ్యం. ఆయన సమవర్తి.

ఆయన వ్యవహారంలో ఎవరి ప్రాధాన్యం వాళ్ళకు ఉంటుంది. ఇంట్లో వాళ్ళకు ఇవ్వే ప్రాధాన్యం ఇంట్లో వాళ్ళకి, బయటి వాళ్ళకు ఇవ్వే ప్రాధాన్యం బయటి వాళ్ళకు ఉంటుంది. మానవత్వాన్ని ప్రేమించడంలో ఆయన నీటిచెలమ లాంటి వ్యక్తి. నిత్యం ఊరే నీరు ఎంత తుల్యంగా, స్వచ్ఛందంగా ఉంటాయో... తమ తమ శక్తి, ఆర్తి తీర ఎందరు ఆ నీటిని తోడుకున్నా... వాడుకున్నా.. ఇంకా ఊరుతూనే ఉంటాయో.. ప్రేమతత్వంతో ఆయన అలాంటి వారు సన్నిహితంగా ఉంటూ ప్రేమకు పాత్రమైన భాగ్యశీలురు. కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్ర ప్రజలు యావత్తు ఆయన ప్రేమకు పాత్రులు కాగలిగారు.





















"కడప పేరు ఎత్తితే నాకు తెలియని ఆనందం కలుగుతుంది. కన్నతల్లి, కన్న ఊరు ఇష్టంలేని వారు ఎవరు తొలి తెలుగు కవయిత్రి తాళ్ళపాక తిమ్మక్క మొదలు, నాచన సోమన, వల్లభరాయలు, అల్లసాని పెద్దన, రామరాజా భూషణుడు, అయ్యల రాజు రామచంద్రుడు, వేమన లాంటి మహామహులు జన్మించిన గడ్డపై పుట్టానంటే నా అనువణువు తన్మయత్వంతో పులకిస్తుంది. అయిదు దశాబ్దాల్లో సాధించిన ప్రగతిని అయిదేళ్ళ కాలంలో జిల్లాలో సాధించడంతో మాతృభూమి రుణాన్ని కొంతైనా తీర్చగలిగాననే సంతృప్తి కలుగుతోంది. మాతృదేశంలోనే జిల్లాకు గుర్తింపు తీసుకు రావడానికి కృషి చేస్తా.."

-వై.ఎస్. రాజశేఖరరెడ్డి.



రిమ్స్ వైద్యశాలను అంకితం చేస్తున్న సోనియా గాంధి




అన్నదానం చేస్తూ..


ట్రిబుల్ ఐఐటిలో వంటకాలు తనిఖీ..


కిలో 2 రూ. బియ్యం పథకం ప్రారంభం..


ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభంలో..

ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి తాను పుట్టిన కడప గడ్డ అభివృద్ధి కోసం పరితపించారు. జన్మనిచ్చిన జిల్లాకు జనం మరువలేని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో కృషి చేశారు. కడప మరో అర్ధశతాబ్ది కాలంలో జరగాల్సినంత అభివృద్ధి ఈ ఐదేళ్ళ కాలంలోనే చేశారన్న మన్ననలు జిల్లా వాసుల నుండి పొందారు. జిల్లా వ్యాప్తంగా రూ. 15 వేల కోట్ల మేర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్న అంచనాలున్నాయి. ఇన్ని దశాబ్దాలుగా కడప అభివృద్ధికి నోచుకోలేదన్న బాధ ఆయనలో కనిపించేది. అందుకే ముఖ్యమంత్రి వైఎస్ కడప జిల్లా పర్యటనకు వచ్చిన ప్రతిసారీ ఏదో ఒక పథకాన్ని ఏదో ఒక ప్రాజెక్టును ప్రకటించడం, ప్రారంభించడం జరిగేది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత కడపలో రిమ్స్ వైద్యశాలను ప్రకటించి శంకుస్థాపన చేశారు. వంద కోట్ల అంచనాతో నిర్మించిన ఈ వైద్యశాల రిమ్స్ ఇప్పుడు జనానికి ఎంతో ప్రయోజనంగా మారింది. రిమ్స్ వైద్యశాలతోపాటు డెంటల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేశారు. రూ. 130 కోట్ల అంచనాతో యోగివేమన యూనివర్శిటీని కడపలో ఏర్పాటు చేసిన ఘనత వైఎస్‌కు దక్కింది.












పెనగలూరులో వై.ఎస్ భూముల అప్పగింత



అన్నమయ్య విగ్రహం...



అన్నమయ్య ఉత్సవాల్లో...



స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం, సెంట్రల్‌స్కూల్ తదితర విద్యాసంస్థలను కడపకు తీసుకొచ్చారు. కడప ,పులివెందులలో శిల్పారామాలను ఏర్పాటు చేశారు. నగరంలో శాటిలైట్ సిటీ, సింగపూర్ టౌన్‌షిప్‌లు మంజూరు చేశారు. ఇవి కాకుండా ప్రాజెక్టుల పరంగా తెలుగుగంగ ప్రాజెక్టును 2006లో సోనియాగాంధీ చే నీటిని విడుదల చేసిన మహోత్తర కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. రూ. 2828 కోట్లతో గాలేరు-నగరి ప్రాజెక్టు పనులను వేగవంతం చేశారు. ఇందులో భాగమైన గండికోట పనులు పూర్తి కావస్తున్నాయి. రూ. 200 కోట్లతో 24 వేల ఎకరాలకు సాగునీరిచ్చే వెలిగల్లు ప్రాజెక్టును ప్రారంభించారు. ప్రొద్దుటూరు రూ. 70 కోట్లతో పెన్నా, కుందూ వరద కాలువ పనులు చేపట్టారు. రూ.10 వేల కోట్లతో గండికోటను ఇంటర్నేషనల్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధికి కృషి చేసిన ఆ పథకాన్ని కార్యరూపం దాల్చే స్థితికి తీసుకొచ్చారు. రూ.32 వేల కోట్లతో జిల్లాలో టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటుకు నిధులు తెప్పించారు.పులివెందుల ప్రాంతంలో సుమారు ర.7200 కోట్ల మేర అభివృద్ధి పనులు చేయించారు. రూ.1109 కోట్లతో కడపలో యురేనియం ప్రాజెక్టు పనులు జరిపించారు.







సోనియాచే ఇందిరా భవన్‌కు శంకుస్థాపన



డి.ఎస్ తో ఇందిరా భవన్ ప్రారంభిస్తూ..



శ్రీనాథ్‌రెడ్డిని సన్మానిస్తూ



ఎమ్మెల్యేలతో అభివృద్ధి పనులు..

క్షీర విప్లవం కోసం కడపకు మహిళా డైరీని మంజూరు చేశారు. ఇక పులివెందుల విషయానికొస్తే పులివెందుల ప్రాంతంలో సుమారు రూ.7200 కోట్ల మేర అభివృద్ధి పనులు మంజూరు చేశారు. ప్రాజెక్టులు, పరిశ్రమలు, రోడ్లు తదితర అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రూ.3 వేల కోట్లతోరెండు లక్షల ఎకరాలకు సాగునీరందించే మైక్రో ఇరిగేషన్ పనులు జరుగుతున్నాయి. చిత్రావతికి రూ.10 కోట్లు, పైడిపాలెంకు రూ. 278 కోట్లు, లింగాల కెనాల్‌కు రూ. 150, పిబిసి ఆధునీకరణ పనులు రూ.118 కోట్లు మంజూరు చేశారు. అవికాకుండా రూ.1109 కోట్లతో కడపలో యురేనియం ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి. వంద కోట్లతో అంతర్జాతీయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేశారు. రూ. 250 కోట్లతో ప్రైవేటు రంగంలో స్పిన్నింగ్ పాలు, రూ.11 కోట్లతో పాలిమర్స్ ఫ్యాక్టరీ ఏర్పాటయ్యాయి. పులివెందులలో రూ.75 కోట్లతో జెఎన్‌టియు కళాశాల ఏర్పాటు చేశారు. ఇడుపుల పాయలో రూ.1300 కోట్లతో ట్రిపుల్‌ఐటీ నిర్మాణం రూ.100 కోట్లతో వైవియు క్యాంపస్ ఏర్పాటు చేశారు.ముఖ్యమంత్రి కడప ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు.





















గండిక్షేత్రాన్ని, దేవుని కడపను, జమ్మలమడుగు నారాపుర వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని టిటిడిలో విలీనం చేశారు. కడప మునిసిపాలిటీని కార్పొరేషన్‌గా చేయడంతోపాటు జమ్మలమడుగు, పులివెందుల, రాయచోటి, రాజంపేట, బద్వేల్ మేజర్ పంచాయతీలను మునిసిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేశారు. కడప, ప్రొద్దుటూరు, రాయచోటిలలో వందల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇలా అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి సాధించి కడప ప్రగతిని ముందుకు తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి వైఎస్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రైవేటురంగంలో బ్రహ్మణి స్టీల్‌ప్లాంట్ ఏర్పాటవుతోంది. భారతి సిమెంట్, దాల్మియా ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయింది. ప్రైవేటు రంగంలో మరో స్టీల్ ఫ్యాక్టరీకి కడప సమీపంలో , అడిదాస్ షూ కంపెనీకి రైల్వే కోడూరు వద్ద ఏర్పాటు చేశారు.ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జిల్లాలో 60సార్లు పర్యటనలు చేశారు. ఆయన ప్రతి ఏటా సగటున 12 సార్లు పర్యటనలు జరిపారు.





కుమారుడితో..



సాయితో సత్కారం..



వెలిగల్లుకు నీటివిడుదల



పేదోడికి ఆరోగ్య పథకం..



పాడికి చేయూత..



మైదుకూరులో ఆరోగ్య శ్రీ ప్రారంభం..

పాదయాత్ర చేసినా, ఉచిత విద్యుత్తు అందించినా, రుణాల మాఫీకి ఆదేశించినా, జలయజ్ఞానికి శ్రీకారం చుట్టినా, వ్యవసాయాన్ని గాడిలో పెట్టేందుకు నడుం కట్టినా, విద్యార్థుల ఫీజుల్ని తిరిగి చెల్లించాలని నిర్ణయించినా, పెన్షన్లు పెంచాలని ప్రకటించినా, చిన్నారుల గుండె ఆపరేషన్లు చేయించాలని తలంచినా, పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందించాలని ఆరోగ్యశ్రీని వ్యవస్థ ఏదైనా కావచ్చు. పాలకుడి విధానాల్లో స్పష్టత, ఆచరణలో చిత్తశుద్ధి ఉంటే ప్రజల జీవన స్థితి ఎలా మెరుగుపడుతుందో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పరిపాలన ఓ ఉదాహరణ. మనం చాలా మంది ముఖ్యమంత్రుల్ని చూశాం. పరిపాలనలో, ప్రజల జీవన విధానంలో, వ్యవస్థ రూపురేఖల మార్పులో, అన్నదాతకు అభయహస్తంగా నిలవడంలో, మొత్తంగా రాష్ట్ర పురోభివృద్ధిలో ముఖ్యమంత్రి ఎలాంటి ప్రభావం చూపుతారనేందుకు వైఎస్ఆర్ పాలన ఒక ఉదాహరణ. ఆయన దూరదృష్టి, దార్శనికత భవిష్యత్తుకు మార్గదర్శి.






బ్రహ్మణీ ఉక్కు ఫ్యాక్టరీ ప్రారంభంలో..



ఆర్టీపిపి రెండవ యూనిట్





ఎద్దుల ఈశ్వరరెడ్డి విగ్రహావిష్కరణ

















రాజకీయ నాయకుడిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసిన ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి పరిపాలనలో కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అధికారులు, ఉద్యోగుల ఆత్మబంధువుగా పేరు తెచ్చుకోవడమే కాదు. వారు మరింత అంకితభావంతో ప్రజలకు సేవ చేసేలా చర్యలు తీసుకున్నారు. మూడు దశాబ్దాల పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా సుదీర్ఘ అనుభవం సంపాదించిన రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆ పదవిని చాలా అలవోకగా నిర్వహించారు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారికెవ్వరికీ రాని ఆలోచనలు ఆయనకు రావడం వల్లే ఇవాళ ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్న పథకాలు అమలులోకి వచ్చాయి. మండుటెండలో **1400** కిలోమీటర్ల పాదయాత్ర చేసిన రాజశేఖరరెడ్డికి ప్రజల కష్టాలేమిటో బాగా తెలుసు అందుకే ముఖ్యమంత్రిగా మొదటిసారి ప్రమాణా స్వీకారం చేసిన వెంటనే ఉచిత విద్యుత్ ఫైలుపైసంతకం పెట్టి తిరిగి రెండోసారి కూడా అదే స్ఫూర్తితో రెండు రూపాయలకు కిలో బియ్యం కోటా పెంచే నిర్ణయానికి సంబంధించిన ఫైలుపై సంతకం చేశారు. రాజశేఖరుడి మేలు జనం మరువలేదు. ఎన్నికల్లో రాజశేఖరుడికి బ్రహ్మారథం పట్టారు. రెండవ సారి అధికారం అప్పగించారు. **2009** మే **20**న రెండవ సారి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టారు.





రచ్చబండకు వెళ్లేందుకు నిరీక్షణ..



ఇవే చివరి చూపులు





రాజశేఖరుడి ప్రాణాలు తీసిన వావురాల గుట్ట..



హెలికాప్టర్ శిధిలాలు..


" ప్రభుత్వ యంత్రాంగం సరిగ్గా పనిచేస్తుందా లేదా అన్నది తెలుసుకునేందుకు నేను స్వయంగా రచ్చబండ కార్యక్రమం పేరుతో ప్రజల మధ్యకు వెళుతున్నాను. మూడు, నాలుగు గ్రామాలను సందర్శిస్తా.. రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తా... అక్కడున్న సమస్యలు తెలుసుకుంటా.. రేషన్‌కార్డులు అందరికీ ఉన్నాయా? మంజూరైన వారు ఇళ్లు కట్టుకునేందుకు ఇబ్బంది పడుతున్నారా? అర్హులందరికి పింఛన్లు... అందుతున్నాయా అన్న విషయాలు నేనే స్వయంగా పరిశీలిస్తా... బోగస్ పింఛనుదారులు ఎవరైనా ఉన్నారా? అన్నది కూడా తెలుసుకుంటా. ఎక్కడికి వెళ్లేది ముందుగా తెలిపితే కిందిస్థాయిలో ఏవైనా తప్పులుంటే అధికారులుసరిదిద్దుకుంటారు... అందుకే చివరిక్షణం వరకు పర్యటించే ప్రాంతాన్ని గోప్యంగా ఉంచాను. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో నిజానిజాలు... ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, పథకాల్లో అవకతవకలు జరిగితే వాటి ఆనవాళ్ళు ఈ పర్యటనలో బయటపడతాయి. పల్లె బాటలో ప్రజలతో రోడ్డు పక్క సమావేశాలు నిర్వహించాం... ఇపుడు రచ్చబండ కార్యక్రమంలో సమావేశాలేమీ ఉండవు... పల్లె ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు తెలుసుకుంటా. వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా"... **2009** సెప్టెంబరు 2వ తేదిన 'రచ్చబండ' కు వెళ్తుతూ చివరి సారిగా వై.ఎస్ పలికిన మాటలు..












ఇడుపుల పాయ: శోకం నడిచివెళ్ళిన దారి

మృత్యువా, గర్వించవకు!
శక్తిశాలివని, అతిభయంకరివని కొందరు

నిన్ను కీర్తించిన మాట నిజమే కావచ్చు. కానీ ఇంతా చేసి అది నిజం కాదు.. ప్రపంచ ప్రఖ్యాత ఆంగ్ల కవి జాన్ డన్ కలం నుంచి జాలువారిన ఈ ప్రసిద్ధ కవితాచరణాలు అరుదుగా తప్పు అనిపించినట్లు సరిపోవు. వాస్తవరూపం దాల్చవు. అటువంటి అపురూప సందర్భం మన కళ్లెదుట ఇటీవలే ప్రత్యక్షమైంది. కవి జాన్‌డన్ చేసిన తుట్టతుది ప్రకటన ఈ విధంగా నిజరూపం దాలుస్తుందని ఎవరూ కలలో సైతం ఊహించి ఉండరు. తన మరణంతో మృత్యువును అధిగమించిన అధినాయకుడు రాజశేఖరుడు. ఆయన జననేత వారికేం కావాలో ఆయనకు తెలుసు. అందుకే... అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిపైనే దృష్టి సారించారు. ప్రజల సమస్యలు ఆయనకు తెలిసిన వాటిని ఎలా తీర్చాలో కూడా ఆయనకు తెలుసు. ప్రజా సంక్షేమమే శ్వాసగా పరిపాలన సాగించారు. అరకొరగా పథకాలను అమలు చేయడం కాకుండా... సంతృప్తస్థాయిలో అందరికీ అన్నీ ఇవ్వాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగారు. జనంతో మమేకమయ్యేందుకు, జనం దగ్గరికి వెళుతూనే ఆయన చివరి శ్వాస విడిచారు. ఆయనే వై.ఎస్. రాజశేఖరరెడ్డి.












ఆయన లేరు.. ఆయన ప్రబోధాలు మిగిలాయి.







కోట్ల మంది శోక సంద్రంలో మునిగిన క్షణమిది.





రాజశేఖరుని కుటుంబ సభ్యులకు ప్రధాని, సోనియా, రాహుల్ ఓదార్పు..


తెలుగు జాతి గుండెల్లో నిలిచిపోయిందో.... ఆ వైఎస్ రాజశేఖరరెడ్డి నవ్వు ఇప్పుడు లేదు. చివికిపోయింది. ఆయన నవ్వులో ఒక లోకం తమ ఆనందానికి ఆనవాళ్ళు వెతుక్కుంది. ఒక లోకం తమ జీవితాలకు ఆదరువును చూసుకుంది. విశ్వాసాలు నిజమై, ఈ క్షణంలో వైఎస్ ఆత్మ ఏ ఊర్ధ్వలోకాల్లో ఉన్నా... ఆయన కచ్చితంగా బోరు బోరున విలపిస్తూనే ఉంటారు. అన్ని వందల గుండెలు బద్దలైపోతే ... విలాపాగ్నులు వారిని దహించివేస్తోంటే.. విషాదాశ్రువులు వెల్లువై ముంచెత్తుతోంటే..వారి కన్నీళ్లు తుడిచేందుకు తాను అక్కడ లేనందుకు ఆయన కచ్చితంగా తన నవ్వును మరిచిపోయే ఉంటారు. 'రాజకీయాల్లో కూడా రిటైర్మెంట్ ఉండాలి. నా ఉద్దేశంలో రాజకీయ నాయకులు రాజకీయాలనుంచి తప్పుకోవాలి, కొత్తవారికి యువకులకు అవకాశం ఇవ్వాలి. అని చెప్పారు.' ఇటీవలనే అరవై ఏళ్లు పూర్తి చేసుకున్న వైఎస్ రాజకీయ జీవితం నుంచే కాకుండా అసలు జీవితంనుంచే నిష్క్రమించారు. వైద్యుడుగా రోగి నాడిని పట్టుకోగలిగిన రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజల నాడిని పట్టుకోవడంలో తనకు సాటిలేరని పించుకున్నారు. ప్రజలకు కావలసింది ఇవ్వడం ద్వారా తాను ఆశించినంత అభిమానాన్ని మూటగట్టుకున్న అదృష్టశాలి వై.ఎస్. అభివృద్ధి, వికాసాలను జనమార్గం పట్టించిన చరితార్థునికి మరొక్కసారి మనసారా నివాళి అర్పిద్దాం.





ఇడుపులపాయలో 2009 సెప్టెంబరు 4 న రాజశేఖరుని అంత్యక్రియలు జరిగాయి. లక్షలాది గొంతులు 'వై.ఎస్ అమర్‌హై' అని నినదిస్తుండగా ఆయన పంచభూతాల్లో కలసిపోయారు.









ఇడుపులపాయలో అశేషజనవాహిని

"నా జీవితం పూల పాన్పు కాదు. 30 ఏళ్ల ప్రజా జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాను... ఎన్నో కష్టాలు అనుభవిస్తూ ఈ స్థితికి వచ్చేనంటే ప్రజల ఆదరణ, ఆత్మీయ సహకారమే కారణం. నా ధ్యాసంతా దీర్ఘకాలికప్రయోజనాలు చేకూర్చే సాగునీటి ప్రాజెక్టులపైనే. భవిష్యత్తులో నాలుగైదేళ్లు కరువు వచ్చినా తట్టుకుని, నిలబడేలా ఈ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నా. అందులో భాగమే ఈ జలయజ్ఞం. ఈ జన్మకు ఇంతకన్నా ఏముంటుంది...?" ఇవి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హృదయాంతరాల్లోనుంచి వచ్చిన మాటలు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞంపై ఎంతటి దీక్షను చేబూనారో ఈ మాటలను బట్టే స్పష్టమవుతుంది.

**కొంతమందికి జననమే ఉంటుంది. మరణం లేదు. 'డెత్ సర్టిఫికెట్' ఇచ్చే ధైర్యం దేవుడికి ఉండదు. జనం గుండెల్లో బతికే వారికి చావేమిటి! జనం దీవెనలు అందుకున్న వారికి మృత్యువేమిటి!**

**అవును వైఎస్.. చిరంజీవి!**


ఇక సెలవు....
ముగిసిన ఒక మహాయాత్ర
VT-APG